# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 48 | సోమవారం, 04 నవంబర్ 2024 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com




# బీసీలకు బిచ్చమేస్తరా?

## 70 ఏండ్ల ఆధిపత్యం చాలు దిగిపోండి

- ఆటం బాంబు అంటుకున్నది.. ఎక్కడ పడ్తదో తెల్వదు
- ఎవరన్న వచ్చి మేము దార్ కార్లం అంటే.. పండవెట్టి తొక్కుతం
- బీసీల తెరువు ఎవరు వచ్చినా.. చీరి చింతకు కడ్తం
- రూ.7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఎవడయ్య సొమ్ము తెచ్చికట్టాలి
- అప్పులు మీరు చేస్తే.. వాటిని కట్టాల్సింది బీసీ బిడ్డలా?
- మోడీజీ కులగణన చేస్తవా.. కుర్చీ ఖాళీ చేస్తవా?
- పొంగులేటి.. మీకు ఇన్ని ఆస్తులు ఎక్కడివి?
- బీసీ బిడ్డలు బొడ్డురాయి చుట్టు తిరుగుతుంటే.. ఓసీల బిడ్డలు అసెంబ్లీ చుట్టు తిరుగుతున్నరు
- బీసీలు వెనకబడిన వారు కాదు.. బిగ్ క్లాస్
- తెలంగాణలో ఉన్న 120 కులాలు ఒకే తల్లిబిడ్డలు
- మిర్యాలగూడ సభ జరగకుండా కుట్రలు చేశారు
- ఇంతటితో ఆగం..119 చోట్ల బహిరంగ సభలు పెడ్తం
- మిర్యాలగూడ బహిరంగ సభలో తీన్మార్ మల్లన్న

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

పిడికెడు మందిలేని అగ్రవర్ణాలు 70 ఏండ్లు బీసీలపై ఆధిపత్యం చెలాయించాయని, బీసీలకు బిచ్చమేశాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇక బీసీలంతా ఏకమయ్యే సమయం వచ్చిందని తెలంగాణకు తర్వాతి సీఎం ఒక బీసీ బిడ్డనేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మిర్యాలగూడ ఎన్ పీఆర్ గ్రౌండ్ లో నిర్వహించిన బీసీ గర్జన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. "బీసీల గర్జన జరుగుతున్నది రమ్మని పిలిస్తే.. ఎక్కడెక్కడి నుంచో ఇక్కడికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. గత కొన్ని రోజుల నుంచి ఈ మిర్యాలగూడ సభ మీద.. కుట్ర జరుగుతున్నది. ఇవాళ



ఇద్దరు ముగ్గురు మంత్రులు.. నల్గొండ జిల్లాలోనే సభ పెట్టారు. ఎందుకంటే ఈ బీసీ సభ గురించి ఎక్కడా రావద్దనేది వారి ఆలోచన. మిర్యాలగూడలో ప్రస్తుత ఎమ్మెల్యేనే చివరి ఓసీ ఎమ్మెల్యే. ఈ నల్గొండ జిల్లా మాది అంటున్నడు.. ఒకాయన. నల్లగొండ బీసీలది. ఏ నల్లగొండ నుంచైతే బీసీల నాయకత్వాన్ని సమాధి చేశారో.. వారికి మా వడ్డెర సోదరులు మంచి గనేట్లు కొట్టి రాజకీయ సమాధి

మిగతా 2లో..

---

## ప్రభుత్వాల తలరాత
# మార్చేది అధికారులే

- అభివృద్ధి కార్యక్రమాల్లో వారిదే కీలక పాత్ర
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



- అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు కళ్లు నెత్తికెక్కాయి
- హిందూ దేవుళ్లపై ఒట్టేసిన రేవంత్.. ముస్లిం దేవుళ్లపై ఎందుకు వేయ్యలే
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి ఖాయం

## కేటీఆర్‌కు చీపుర్లు, చెప్పలతో
# వెల్కమ్ చెప్పాలే

నీది పాదయాత్రనా?.. పదవుల యాత్రానా?

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

2





## రెండో రాజధానిగా
# వరంగల్

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2

# కాంగ్రెస్ పాలనలో వడ్లుకొనే దిక్కులేదు

సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ఆగ్రహం

- రైతుల ఓట్లు కావాలి కానీ.. రైతుల వడ్లు కొనవా?
- ధాన్యం తెచ్చి నెల రోజులైనా కొనే నాథుడే లేడు
- వడ్లకు రూ.500 బోనస్ బోగస్ అయ్యింది

2



## మాకు అన్యాయం
# చేయొద్దు

- భాషా ప్రాతిపదికన మార్కులిస్తే నష్టపోతాం
- టీజీపీఎస్సీ చైర్మన్‌కు గ్రూప్-1 అభ్యర్థుల రిక్వెస్ట్

2




## 50 వేల ఉద్యోగాలు
# పెద్ద బోగస్

- ఎంపీ డీకే అరుణ

2

సిగ్గులేకుండా సీఎం రేవంత్ అబద్ధాలు చేప్తున్నారు
కాలేజీ అమ్మాయిల స్కూటీలు ఎటు పాయే



# ప్రభుత్వాల తలరాత మార్చేది అధికారులే

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ప్రజలు ప్రభుత్వ అధికారులను గుర్తు పెట్టుకుంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారని.. కానీ కాస్త సమయం కావాలని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగులు అండగా ఉండాలని కోరారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు వన సమారాధనలో పాల్గొన్నారని.. వారికి పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదని అన్నారు. తన హయాంలో పని చేసిన అధికారులు ఎంతో మంది దేశ స్థాయిలో ఉన్నత స్థితికి చేరారని వెల్లడించారు.

**సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేపట్టింది..**

ఏ ప్రభుత్వంలో ఉన్నా తాను ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత 40 ఏళ్లుగా ఇల్లందు నియోజకవర్గంతో తనకు అనుబంధం ఉందని తెలిపారు. ఆదివాసీలు గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల్లో ఎక్కువ సమయం కేటాయించానని అన్నారు. ఎర్ర బస్సు, కరెంట్ బల్బు చూడని గుండాల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులకు ప్రగతి బాట పట్టించానని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడులు తగ్గాయని.. గిట్టుబాటు ధర వచ్చేలా సీసీఐ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టిందని తెలిపారు.

# బీసీలకు బిచ్చమేస్తరా?

(మొదటి పేజీ తరువాయి)

కద్దరు. నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన.. రైట్ టు రికాల్ గురించి చెప్పిన. తీన్మార్ మల్లన్న పనితనం నచ్చలేదని చెబితే.. ఇప్పుడే రాజీనామా చేస్తా. ఎమ్మెల్యేల్లారా? మీకు దమ్ముంటే.. మీ పనితనం నచ్చిందా లేదా అని ప్రజలను అడగండి. తీన్మార్ మల్లన్న ఎవరి దయాదక్షిణ్యాలతో పదవిలోకి రాలేదు. మిర్యాలగూడ గడ్డ మీద నుంచి సవాల్ చేస్తున్న.. మిమ్మల్ని సమాధి చేయకుంటే నా పేరు తీన్మార్ మల్లన్న కాదు"అని ఆయన హెచ్చరించారు.



**బీసీ ఎమ్మెల్యేలు ఎక్కడ...?**

అటు రాష్ట్రంలో ఇటు మిర్యాలగూడలో అసెంబ్లీలో బీసీల ప్రాతినిధ్యం లేదని తీన్మార్ మల్లన్న గుర్తు చేశారు. " పిడికెడు మందిలేరు మీరు.. బీసీలకు బిచ్చమెస్తరా? 1993 నుంచి 2024 వరకు ఈ మిర్యాలగూడకు బీసీ ఎమ్మెల్యే కాలేదు. కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లిలలిత త్యాగాల ముందు.. వీరి త్యాగాలు ఎంత? తమిళనాడులో 237 అసెంబ్లీ స్థానాలు ఉంటే.. 8 మంది ఓసీలే ఉన్నరు. రేపు తెలంగాణలో అదే పరిస్థితి వస్తుంది. బీసీలకు రావాల్సిన ఉద్యోగాలను ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రవర్ణాలు తన్నుకుపోతున్నరు. ఆరు గ్యారంటీల సంగతి నాకు అవసరం లేదు కానీ.. ఆరు కుటుంబాలను వదలను. మిర్యాలగూడ ఒక్కటే కాదు.. 119 సభలు పెడ్తం. ఆటం బాంబు అంటుకున్నది. ఎవరి ఇంటి మీద పడ్తదో తెల్వదు. ఎవరన్న వచ్చి మేము దార్ కార్లం అంటే.. పండపెట్టి తొక్కాలి. బీసీల తెరువు ఎవరు వచ్చినా.. చీరి చింతకు కడ్తం. బీసీ ఉద్యోగులకు బీసీ సమాజం మొత్తం అండగా ఉంటది. బీసీలకు ట్యాలెంట్ ఉన్నా.. మంచి పోస్టులు దక్కడం లేదు. ఓ ఎమ్మార్వో నా దగ్గరికి వచ్చి బాధపడ్డడు. బీజేపీకి కూడా నేను చెప్తున్నాను.. మోదీజీ కులగణన చేస్తవా.. కుర్చీ ఖాళీ చేస్తవా? తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్య మంత్రి కూడా లేదు. బీసీలకు పరిపాలన చేతకాదని అగ్రవర్ణాలు అంటున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు.. మీకు ఆస్తులన్నీ ఎక్కడి నుంచి వచ్చినయ్? మీకు కాంట్రాక్టులు ఎక్కడి నుంచి వచ్చినయ్? రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఎవడయ్య సొమ్ము తెచ్చి కట్టాలి ? మీ ఆస్తులు అమ్మి కట్టండి. బీసీల పిల్లలు సర్కారు బడుల్లో చదువుతున్నారు.. అందుకే అక్కడ సౌకర్యాలు లేవు. బీసీల బిడ్డలంతా.. వినాయక చవితి, దుర్గామాత, అయ్యప్ప మాలల చుట్టూ తిరుగుతుంటే.. రెడ్ల పిల్లలు అసెంబ్లీ చుట్టూ, చట్టాల చుట్టూ తిరుగుతున్నారు. 70 ఏండ్ల నుంచి బీసీల బతుకులు మారలేదు.. అందుకే నేను చెప్పిన రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని. బీసీలు వెనుకబడిన తరగతులకు చెందినవారని గుర్తించడానికే.. 50 ఏండ్లు పడితే.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడానికి మాత్రం ఒక్క రోజు కూడా పట్టలేదు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పేరుతో బీసీల ఉద్యోగాలు ఓసీలు ఎత్తుకుపోతున్నారని రేవంత్ రెడ్డికి చెబితే.. చూస్తాం.. పరిశీలిస్తాం.. అని అంటున్నారు. ఈరగోలలతో మన ఈపులను మనమే కొట్టుకున్నం. మన ఈపులే కొట్టుకున్నం. ఇగ బంజేయాలి. బీసీలు వెనకబడిన వారు కాదు.. బీసీలు అంటే బిగ్ క్లాస్. తెలంగాణలో ఉన్న 120 కులాలు ఒకే తల్లిబిడ్డలు. నాకు రెడ్ల ఓట్లు వద్దు అనడానికి.. 70 ఏండ్లు పడుతుందా? రెడ్లు కూడా బీసీల ఓట్లు అడగొద్దు. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిపోయింది. టీచర్స్ ఎమ్మెల్సీ వస్తున్నది. పూల రవీందర్ ఒక బీసీ బిడ్డ అని.. నలుగురు ఓసీలను రంగంలోకి దించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ బీసీలంతా.. ఏకమవుతారు. పూల రవీందర్ ను గెలిపిస్తారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ పెట్టబోతున్నం. జానా రెడ్డి కుటుంబం నుంచి ఒక్క చుక్క రక్తం కింద పడలేదు.. తెలంగాణ ఉద్యమంలో కానీ నాగరాజు బతుకు మారలేదు. పదవులు మీకు.. కష్టాలు బీసీలకా? కులగణన తర్వాత.. లెక్కలు బయటకొచ్చిన తర్వాత.. నాగరాజుకు ఎంత అన్యాయం జరిగిందో చెబుతాం. మరో మీటింగ్.. త్వరలోనే నల్గొండ నడిబొడ్డున పెట్టబోతున్నం"అని మల్లన్న తేల్చి చెప్పారు.

**బీసీలు పోరాడాలి: పుట్ట మధు**

ఆ మూల నుంచి ఈ మూలకు వచ్చిన. మాకు మాత్రమే పరిపాలన దక్షత ఉన్నదని.. రేవంత్ రెడ్డి అన్నప్పుడు అన్ని బీసీ వర్గాలు గొంతెత్తి ఉండాల్సింది. మంథనిలో మూడు ఓట్లు ఉన్న ఓ కుటుంబం.. 50 ఏండ్లుగా పాలిస్తున్నది. బీసీలను గూండాలుగా, రౌడీలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. మల్లన్న పిలుపు మేరకు ఈ గర్జనకు వచ్చిన. బీసీలు పోరాడాల్సిన టైమ్ వచ్చింది.

**ఇక ఓట్లు మనవే.. సీట్లు మనవే: చిరంజీవులు**

ఇప్పటి నుంచి ఓట్లు మనవే.. సీట్లు మనవే. రాజ్యాధికారం లేకపోవడం వల్లే మనం అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నాం. గత 75 ఏండ్లుగా బీసీల పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూ వస్తున్నది. గత అసెంబ్లీలో 23 మంది ఉన్న ఎమ్మెల్యేలు.. ఇప్పుడు 19 మంది అయ్యారు.. ఈ పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఉన్నది. అన్ని పార్టీలు ఈ దేశంలో బీసీలను మోసం చేసినవే. అందుకే రాజ్యాధికారం ఒక్కటే బీసీలకు చివరి మార్గం.

**బీసీ ఉద్యమం నల్గొండ నుంచే: చెరుకు సుధాకర్**

ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాడు సూర్యాపేటలో మహాసభ పెట్టాం.. ఇవాళ మిర్యాలగూడలో బీసీల సభ పెట్టినం.. రెండు ఉద్యమాలు నల్గొండలోనే ప్రారంభమయ్యాయి. ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉన్నది. రేపటి నుంచి బీసీల కార్యాచరణ మొదలు పెట్టాలి. బీసీలకు ఏం హామీ ఇచ్చారో.. అది ప్రభుత్వాలు నెరవేర్చాల్సిందే. లేదంటే ఆ పార్టీ ఈ పార్టీ అని కాకుండా.. అన్నింటినీ బొంద పెడ్తాం. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మరో పోరాటం చేద్దాం.

# కాంగ్రెస్ పాలనలో వడ్లుకొనే దిక్కులేదు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

లక్షా 50వేల కోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజులుగా వడ్లు తెచ్చినా కొనేటోళ్లు లేరని.. పట్టించుకునే నాథుడు లేడు అని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వంలో వడ్లు కొనే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం వడ్లు దళారులు కొన్నారని.. రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు గోసపడుతున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేని పరిస్థితి నెలకొందని.. ఎన్నికలకు ముందు రేవంత్ రైతుల మద్దతు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడేఓ రైతులకు మద్దతు ధర ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతీ గింజ కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నెల రోజులైనా కొనడం లేదని.. పగలంతా కోతుల బెడదతో ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, రైతులను రేవంత్ రోడ్డున పడేశారన్నారు. రైతుల ఓట్లు కావాలని గానీ రైతుల వడ్లు వద్దంటున్నారని.. ఒక్కనాడైనా కొనుగోళ్లపై రేవంత్ సమీక్ష నిర్వహించాడా? అంటూ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ ఊరూరు తిరిగాడని.. ఇప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి చూడాలలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ బోగస్ అయ్యిందని.. రైతుబంధు దిక్కలేకుండాపోయిందన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటుందని.. ఎక్కడా మక్కల కొనుగోలు కేంద్రాలు పెట్టలేదని.. పత్తికి కూడా మద్దతు ధర రావడం లేదన్నారు. ఆంధ్రా దళారులు ఇక్కడికి వచ్చి ధాన్యం కొనుక్కువెళ్తున్నారని.. రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. క్వింటాల్‌కు రూ.500 రైతులు నష్టపోతున్నారన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని.. రుణమాఫీకి 31కోతలు పెట్టారని మండిపడ్డారు.

# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఎక్కడ?

- రూ.6 లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏమి చేశారు
- భార్యాభర్తలు మాట్లాడుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు
- ఎమ్మెల్యే కోదండ రామ్

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



గత ప్రభుత్వం భార్యాభర్తలు గోప్యంగా మాట్లాడుకునే పరిస్థితి కూడా లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేసిందని ఎమ్మెల్యే కోదండ రామ్ ఆరోపించారు. తెలంగాణ సాధించుకున్న దాంట్లో అందరి పాత్ర ఉందని, ఏ ఒక్కరు పోరాడితేనో రాష్ట్ర రాలేదన్నారు. హుజురాబాద్‌లో పౌర సమాజంతో మాటా ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొట్లాడి అరాచక పాలనను అంతమొందించి, ప్రజా పాలన ప్రభుత్వాన్ని తెచుకున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, హక్కులకు నష్టం కలిగిస్తే ఎందుకు ఊరుకుంటాం.. పోరాటం చేస్తామన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైంద లేదా దీనిపై స్పష్టత రావాలని ఆయన చెప్పారు. వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు పోరాటం ఎందుకని కోదండరామ్ ఆందోళనకారులను ప్రశ్నించారు. రూ.6 లక్షల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్రంలో ఏమి చేశారని ప్రశ్నించారు.

# మాకు అన్యాయం చేయొద్దు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి మరో కొత్త సమస్య తెరమీదకు వచ్చింది. వరుస వాయిదాలు, వివాదాల తర్వాత అక్టోబర్ 21 నుంచి 27 వరకూ మెయిన్స్ పరీక్షలు జరిగాయి. తెలుగు మాధ్యమంలో గ్రూప్ 1 మెయిన్స్ రాసిన అభ్యర్థులు తమకు అన్యాయం జరగకుండా చూడాలని టీజీపీఎస్సీని కోరుతున్నారు. భాషా ప్రాతిపదికన కాకుండా విషయ విశ్లేషణ ఆధారంగా మూల్యాంకనం చేయాలని కోరుతున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డికి గ్రూప్ 1 అభ్యర్థులు వినతి పత్రం సమర్పించారు. గ్రామాలు, పల్లెలనుంచి వచ్చి పరీక్ష రాసిన తెలుగు మీడియం అభ్యర్థులకు సంబంధించి పేపర్ల మూల్యాంకనం కీ తెలుగులో ఇవ్వాలని కోరారు. ఇందుకు సంబంధించి స్పష్టమైన సూచనలు చేయాలని రిక్వెస్ట్ చేశారు. 2011 గ్రూప్ 1 ఫలితాల్లో 8090 శాతం మంది ఇంగ్లీష్ విద్యార్థులే ఎంపికయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు మీడియం, ఇంగ్లిష్ మీడియం పేపర్లను వేర్వేరుగా దిద్దించి, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై బోర్డు నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మొత్తం 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. కాగా, మెయిన్స్ కు 67.17 శాతం హాజరు నమోదైంది. ఏడు పేపర్లకు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 563 పోస్టుల భర్తీకి ఈ పరీక్షలు నిర్వహించారు.

# త్వరలో న్యూ ఎనర్జీ పాలసీ

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదని, 20 నెలల్లో తమ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఆదివారం పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 202829 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. 2034 38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.



**ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్..**

గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలిరాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు'' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సన్నబియ్యంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఈసారి ధాన్యం ఎక్కువగా పండిందని తెలిపారు. 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని అన్నారు.

# రెండో రాజధానిగా వరంగల్

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఓఆర్ ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటులతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళాక్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. చారిత్రక వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రకాళి అమ్మవారిని పొంగులేటి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికతో, అధికారుల పర్యవేక్షణలో పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

**రెండుసార్లు కర్రుగాల్సి వాతపెట్టారు.. అయినా..**

భద్రకాళి చెరువులో కబ్జాలపై తప్పకుండా చర్యలుంటాయని అన్నారు. చెరువును కాలుష్య రహితంగా మార్చడం జరుగుతుందని, పూర్తిగా తాగునీటి జలాశయంగా మారుస్తామన్నారు. చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే కొంత స్పష్టమైన సమాచారం ఉందని, మళ్లీ క్షేత్రస్థాయిలో అధికారుల చేత సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఆక్రమణదారులపై, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. బావ బామ్మర్దుల పోటీపడి స్టేట్మెంట్ ఇస్తున్నారని, ఇప్పుడు ఎన్నికలు జరిగితే సెంచరీ కొడతారట అంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు రెండు సార్లు కర్రుగాల్సి వాత పెట్టారు..17 ఎంపీ స్థానాల్లో ఒక్క సీటు గెలవని మీరు ఏడు స్థానాల్లో డిపాజిట్లు గల్లంతైన మీరు.. రేపు అసెంబ్లీ ఎన్నికలు పెడితే 100 సీట్లు గెలుస్తారట పగటి కలలు కంటున్నారన్నారు. ఈ బావ బామ్మర్దులు బయలుదేరారు పాదయాత్ర చేస్తారన్నారని, పది సంవత్సరాలు పరిపాలన చేసిన మీ నాయన (కేసీఆర్) మీరు ఏ ఒక్కరోజు ప్రజల మధ్యకు రాలే నాలుగు గోడల మధ్యనుండే పరిపాలన కొనసాగించారన్నారు.

# 50 వేల ఉద్యోగాలు పెద్ద బోగస్




**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

రైతు రుణమాఫీ సగం మందికి కాలేదని, సిగ్గు లేకుండా సీఎం రేవంత్ అబద్ధాలు చెప్తున్నారని ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఒక్క ఇల్లు మొదల పెట్టలేదన్నారు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారా..? అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం కర్నాటకలో డీకే శివకుమార్ ఫ్రీ బస్ ఎత్తేస్తాం అంటున్నారని తెలిపారు. గ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారని అన్నారు. అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్ కు సిగ్గు ఉండాలన్నారు. ప్రధాని మోదీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారన్నారు. రూ.500 రూపాయలకే సిలిండర్‌లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375, మరి మీరిచ్చేది ఎంత..? అన్నారు. కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీలు ఎటు పాయే అని నిలదీశారు. 11 నెలల్లో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అన్నారు. రూ.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టండి అన్నారు.

# రుణమాఫీకి పైసలు లేవు విదేశీ పర్యటనలకైతే ఉన్నాయా?

## రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శలు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

420 హామీల అమలు చేతకాక కాంగ్రెస్ రోజుకో డ్రామా ఆడుతుందని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని చేసిన వాగ్దానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిందని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయే' అని ఎద్దేవా చేశారు. పంటలు కొనే దిక్కు లేదు.. పత్తి రైతులకు మద్దతు ధర లేదన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణమాఫీకి, దీనికి లింకు పెట్టడమేంటి?అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెప్పారన్నారు.

**రైతు భరోసా ఏదీ?..**

రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారని, తీరా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట మాట్లాడుతూ అన్నదాతలను మోసం చేస్తుందని ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు నిర్వహించారో చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ నాయకులు 25 విదేశీ పర్యటనలు చేశారని, రైతుబంధు, రుణమాఫీకి పైసలు లేవు కానీ తమ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయని నిలదీశారు. పథకాలను అమలు చేయకుండా తెరపైకి రోజుకో డైవర్షన్ తెస్తూ హై'డ్రామా' చేస్తున్నారని, కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదన్నారు.

# కేటీఆర్‌కు చీపుర్లు, చెప్పులతో వెల్కమ్ చెప్పాలే



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఎంపీ ధర్మపురి అర్వింద్ జోస్యం చెప్పారు. ఆదివారం నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టేసి.. రైతులను రేవంత్ రెడ్డి నట్టేట ముంచారని మండిపడ్డారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీతోపాటు రూ. 500 బోనస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు సైతం అమలు చేయలేదంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాలు కూడా తెరవ లేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు.

**ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్...**

మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదమని ఎంపీ అర్వింద్ అన్నారు. పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో కేటీఆర్‌కు స్వాగతం పలకాలని వ్యాఖ్యానించారు. కేటీఆర్ త్వరలో చేపట్టనున్న ఈ యాత్ర.. పాదయాత్రా? లేకుంటే పదవులు యాత్రనా? అని ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ రెండింటిలో ఆయన చేసేది ఏ యాత్రతో వెంటనే స్పష్టం చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్‌ను అర్వింద్ డిమాండ్ చేశారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన అన్ని హామీలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. అలాగే వక్ఫ్ బోర్డు చట్టం అత్యంత దుర్మార్గపు చట్టమని పేర్కొన్నారు. పార్లమెంట చట్టాలను ఉల్లంఘిస్తే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తానంటూ హిందూ దేవుళ్ల మీద ఒట్టేసిన రేవంత్ రెడ్డి.. ముస్లిం దేవుళ్లు మీద ఎందుకు వేయ్యలేదో చెప్పాలని ఈ సంద్భంగా సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక





# తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజు

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రజాస్వరం) :**

ప్రముఖ హైకోర్టు న్యాయవాదీ, స్థానిక వాసి తలకొక్కుల రాజు తెలంగాణ రాష్ట్ర ఆర్చేరి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. సందర్భంగా ఆయనను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ ఒంటరి యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి గుప్తా హాజరై వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారాం, డాక్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తూప్రాన్, నవంబర్ 3, ప్రజాస్వరం :**

తూప్రాన్ గవర్నమెంట్ స్కూల్‌లో 1985 1986 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరువుకున్నారు. హైదరాబాదులోని ఓ పంక్షన్ హాల్‌లో అప్పట్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు పాల్గొన్నారు. 38 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకుని సందడి చేశారు. వారికి చదువులు చెప్పినా టీచర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, బొడ్డు శ్రీహరి, బాలేష్ యాదవ్, విష్ణు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**దౌల్తాబాద్, నవంబర్ 3(ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో పెంకుటిల్లు దగ్ధమైందికుటుంబానికి గాజులపల్లి తాజా మాజీ వార్డు సభ్యులు సత్యపాల్ ఆదివారం మారుపాక అర్జున్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ ప్రమాదం వల్ల మారుపాక అర్జున్ ఇల్లు పూర్తిగా దగ్ధమవడం చాలా బాధాకరమని, కనీసం ఉండడానికి గూడు లేకుండా ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయారన్నారు. అందుకే తమవంతు సాయంగా అర్జున్ కుటుంబానికి చేయూతనందించామన్నారు. కార్యక్రమంలో గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

**దౌల్తాబాద్, నవంబర్ 3 (ప్రజాస్వరం) :**

అమ్మానాన్న అనాథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాప్య అనాథ ఆశ్రమానికి ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంపల్లి ప్రవీణ్ రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో స్పందించి అనాథ ఆశ్రమానికి ప్రతి ఒక్కరూ తోచిన సాయసహకారాలు అందించి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్న అనాథ సేవ ట్రస్ట్ సభ్యులు శివ, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందించాలి

**○ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**మెదక్, నవంబర్ 03 (ప్రజా స్వరం) :**

వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాల్లో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్, పీహెచ్సీ, జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోజుకి రెండు పీహెచ్సీల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశాలతో ఓపీ, గర్భిణీ నమోదు తదితర అంశాల్లో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలన్నారు. అలాగే పీహెచ్సీ వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్‌బీఎస్‌కె టీం క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలని, ప్రైవేట్ ఆస్పత్రిలో అధిక సంఖ్యలో సీ సెక్షన్‌లు జరుగుతున్నాయన్నారు. దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సీలా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు 100శాతం ఎన్సీడీ స్క్రీనింగ్ సేవలు పూర్తి చేయాలన్నారు. ఆర్‌బీఎస్‌కె వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# బహుజన ఆత్మగౌరవ కోసం ఓటేద్దాం



**మెదక్, నవంబర్ 03 (ప్రజా స్వరం) :**

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాదవ్ పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జూనియర్ కళాశాలలో మీడియా సమావేశం నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన ఆత్మగౌరవ కోసం ఓటేద్దాం రాజ్యాధికారం సాదిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. పట్ట భద్రులందరూ 6వ తేదీ వరకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. బీసీ బడుగు బలహీనవర్గాల బిడ్డగా 20 వేల కుటుంబాలు ఏక గ్రీవ అభ్యర్థిగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల గొంతుకై బరిలో ఉంటానన్నారు. బడుగు, బలహీన వర్గాల శక్తి సామర్థ్యం నిరూపించడం కోసం 30 సంవత్సరాల సర్వీసునప్పటికీ జీతం, జీవితం త్యాగం చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ముందుకు వచ్చానని తెలిపారు. 20 వేల కుటుంబాలకు న్యాయం చేయాలని ఎజెండాతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు తెలిపారు. 13 ఏళ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కోసం పోరాటం చేశానన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు అప్పటి సీఎం కేసీఆర్ ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేస్తామని వరంగల్ ఏక శిలా పార్క్ వద్ద సెప్టెంబర్ 13న 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన గ్యారెంటీ వ్యారంటిగా మిగిలిపోయిందన్నారు. గ్రాడ్యుయేట్ సంక్షేమం కోసం ఆర్థిక సాధికారత బోర్డు ఏర్పాటుకు కృషి చేసి, సమగ్ర శిక్షా ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కనీస బేసిక్ ప్లే, అమలుకు కృషి చేస్తామన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కోసం పోరాడతానన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, గట్టయ్య, రాజశేఖర్, మహమ్మద్ పాషా, నరేష్, ఉమా కుమారి, గీత, స్వప్న, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి

**మెదక్, నవంబర్ 03 (ప్రజా స్వరం) :**

ఏడుపాయల వన దుర్గమాత అమ్మవారిని ఆదివారం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి నుండే తన యొక్క ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల్లో విజయం సిద్దించాలని తద్వారా ఉపాధ్యాయులకు సేవచేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యా నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, మండలాల అధ్యక్షులు రాజు, హరిబాబు, చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, వీరేశం పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**మెదక్, నవంబర్ 03 (ప్రజా స్వరం) :**

విద్యుత్ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం ఎస్సీ ట్రాన్స్‌కో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ ఐదో వార్డులో లూస్ పోల్, పోల్స్‌కు చెట్ల ద్వారా విద్యుత్ సమస్యల గురించి ఓవర్ లోడ్ మూలంగా అదనపు ట్రాన్స్‌ఫర్లు అవసరం గురించి ట్రాన్స్‌కో ఎస్సీ వినతి పత్రం అందజేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర పిచ్చి మొక్కలను తొలగించి, వాటికి ఫినిషింగ్ భద్రత నిర్మించాలని కోరారు.



# 24 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

## జడ్పీటీసీ కృష్ణారెడ్డి

**నార్సింగి, నవంబర్ 03 (ప్రజా స్వరం) :**

దళారులను నమ్మి మోసపోవద్దు అని చెప్పిన ప్రభుత్వం దళారులకు వత్తాసు పలుకుతున్నట్లు కనిపిస్తుందని, ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేయడం లేదని జెడ్పీటీసీ కృష్ణారెడ్డి ఆరోపించారు. నార్సింగ్ మండలంలోని పలు గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డితో పాటు మండల నాయకులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల కోసం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని రైతు భరోసా కళ్యాణ లక్ష్మికి తులం బంగారం గాలిలో కలిసిపోయాయని నమ్మిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. ఆర్భాటంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు మాత్రం చేయడం లేదని గత ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలగాకూడదనే ఉద్దేశంతో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులు విక్రయించిన ధాన్యానికి డబ్బులు కూడా త్వరగా అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్నిదన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని రైతు భరోసాతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా ప్రకటించి గాలికి వదిలేసారని మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గద్దెదిగే రోజులు దగ్గర పడ్డాయన్నారు. మరో 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషానాయక్, జగన్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



**గజ్వేల్, నవంబర్ 3 (ప్రజా స్వరం) :**

కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా రంగాన్ని ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తుందని డీసీసీ అధ్యక్షు కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయగా, గురుకుల, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు కనీసం కాస్మోటిక్ చార్జీలు పెంచలేదన్నారు. ఆదివారం ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి గజ్వేల్ లోని బాలికల వసతీ గృహంలో (హబ్) సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతూ సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడంతో పేద విద్యార్థుల నుండి హర్షం వ్యక్తం అవుతున్నట్లు స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేయగా, జీర్ణించుకోలేని కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 7,65,700 ప్రయోజనం కలిగిందని, ఈ జీవో విడుదల చేయడంతో పాటు వెంటనే వర్తింపజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో పేద విద్యార్థుల నుండి సంతోషం వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, వార్డెన్స్ లక్ష్మి, స్వప్న, కాంగ్రెస్ పార్టీ జగదేపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వహీద్, యాదయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు ఎంసెట్ రాజు, నాయకులు సికిందర్‌రెడ్డి, నక్కరాములు, జహీర్, సుభాష్, చంద్రబోస్, సత్యనారాయణ, శివారెడ్డి, రమేశ్‌గౌడ్, శివులు, బాలు, గణేష్, యాదగిరి పాల్గొన్నారు.



# అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు

## పదిమందిపై కేసు నమోదు

**తూప్రాన్, నవంబర్ 3, ప్రజాస్వరం :**

అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లు ఒక హిటాచిను పట్టుకొని 10 మందిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి శివారులో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తవ్వి అమ్ముకుంటున్న ఐదు టిప్పర్లు, ఒక హిటాచినీ పట్టుకొని పది మందిపై కేసు నమోదు చేశామన్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘన చేసి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్

**దౌల్తాబాద్, నవంబర్ 3 (ప్రజాస్వరం) :**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూఢనమ్మకాలు నమ్మరాదని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం రాత్రి దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో పోలీస్ కనువిప్పు ద్వారా ప్రజలకు సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తల్లిదండ్రులు పాఠశాల, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. అవసరం మేరకే సెల్‌ఫోన్ వాడాలని, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు. ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారని, గమనిస్తూ ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలోసీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలన్నారు. మూఢ నమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర



మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

శామీర్‌పేట ఏడీఈ అశోక్‌రావు

**శామీర్‌పేట, నవంబర్ 03(ప్రజా స్వరం) :**

విద్యుత్ సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఏడీఈ అశోక్‌రావు అన్నారు. ఆదివారం శామీర్‌పేట్ విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరిగింది. మండల కేంద్రంలోని శామీర్‌పేట విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఏడీఈ అశోక్‌రావు ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలు పరిష్కారానికి సదస్సు ఏర్పాటు చేసి వినియోగదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ శామీర్‌పేట సెక్షన్ పరిధిలో 5 అర్జీలు వచ్చాయని అందులో 3 ఎక్కువ బిల్లు వస్తున్నాయని, బొమ్మరాసిపేటలో ఒక ట్రాన్స్‌ఫార్మర్, మందాయిపల్లిలో ఒక కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, అలియాబాద్ సెక్షన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగకుండా లైన్ ఏబీ స్విచ్చులు ఏర్పాటు చేయాలని అంతేగాక సింగిల్ పేజ్ లైన్ స్థానంలో 3 పేజ్‌లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని గ్రామస్తులు తన అర్జీని అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో శామీర్‌పేట ఏడీఈ అశోక్‌రావు, శామీర్‌పేట ఏఈ రాఘవేందర్‌రావు, అలియాబాద్ ఏఈ వెంకటనారాయణ, సబ్ ఇంజినీర్లు శ్రీధర్, దీనకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిస్ ఖాన్‌కు ఘన సన్మానం



**దౌల్తాబాద్, నవంబర్ 3( ప్రజాస్వరం) :**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణమేనని ఉద్యోగులందరూ పదవి కాలం పూర్తయిన తర్వాత తప్పనిసరిగా విరమణ తీసుకుంటారని ముబారస్‌పూర్ తాజా మాజీ సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ తిరుపతి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న యూనిస్ ఖాన్‌కు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముబారస్‌పూర్ గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన యూనిస్ ఖాన్ పదవీ విరమణ పొందారు. యూనిస్ ఖాన్ పదవీ విరమణ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి యూనిస్ ఖాన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ముబారస్ పూర్ గ్రామంలోనే విధులు నిర్వహించానని కుటుంబ సభ్యుల కంటే ఎక్కువ సమయం గ్రామ ప్రజలతోనే గడపడం జరిగిందన్నారు. గ్రామంలో అనేకమంది ప్రజలతో ఎంతో అనుబంధం ఏర్పడిందని విధినిర్వహణలో ఎవరితోనైనా కఠినంగా వ్యవహరిస్తే క్షమించాలని, ఇన్ని రోజులు గ్రామ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించిన ముబారస్ పూర్ గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మణ్, శ్రీనివాస్, లింగం, రాములు, ఎల్లం, నాగరాజు, రాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో అన్నివర్గాలకు న్యాయం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



**దౌల్తాబాద్, నవంబర్ 3 (ప్రజాస్వరం) :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, వారందరికీ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ అవినీతి నియంత పాలన కొనసాగించారని, కేసీఆర్ నుంచి విముక్తి కావాలని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలనలో సంక్షేమం అభివృద్ధి పథకాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. రామారం గ్రామం నుంచి సుమారుగా 40 మంది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ ఉపసర్పంచ్ సాగర్, బీజేపీ నాయకులు గోపాల్ ఉన్నారు.

# కన్నీరు పెట్టిన పోతారం


నలుగురి మరణంతో మూగబోయిన గ్రామం

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**తూప్రాన్, నవంబర్ 3 (ప్రజా స్వరం) :**

మనోహరాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన లావణ్య తన ఇద్దరు పిల్లలు అమ్మగారింటికి శుభకార్యానికని వెళ్లడానికి మార్గం మధ్యలో దింపేందుకు వెళ్లిన బావ ఆంజనేయులతో సహా ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించిన ఘటన అందరినీ శోక సముద్రంలో ముంచిన విషాద ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపిన విషయం తెలిసిందే . కాగా ఆదివారం పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాలను సొంత గ్రామాలకు తరలించారు. దీనితో బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకోవడంతో గ్రామం మొత్తం మూగబోయింది. బాధితులను నర్సాపూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీలు, పౌరం అధ్యక్షుడు హరికృష్ణ శివంపెట్ పాక్స్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, తదితరులు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కీసర మండలం చీర్యాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.

**-కీసర, నవంబర్ 3 (ప్రజా స్వరం)**

# పేకాటరాయుళ్ల అరెస్ట్..

ఏడుగురు అరెస్ట్, 1,7,500 నగదు, మూడు కార్లు స్వాధీనం




**తూప్రాన్, నవంబర్ 3, ప్రజాస్వరం :**

పేకాట ఆడే వారికి కఠిన చర్యలు తప్పవని తూప్రాన్ సీఐ రంగకృష్ణ హెచ్చరించారు. ఆదివారం శివంపేట మండలం శభాష్‌పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరాలపై పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేశారు. శివంపేట మండలం శభాష్ పల్లి శివారులో హనుమంతరెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ ఎస్ఐ శివానందంతోకలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకునీ ఒక లక్ష ఏడు వెయ్యిల ఐదు వందల రూపాయలు, మూడు కార్లు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



# ఆన్‌లైన్‌లో కీసరగుట్ట దర్శనం టికెట్లు

**కీసర, నవంబర్ 3 (ప్రజా స్వరం) :**

తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధి శైవ క్షేత్రం కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం ప్రత్యేక పూజల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం, సోమవారం, కార్తీక పౌర్ణమి రోజున ఆన్‌లైన్ ద్వారా అభిషేకం, ప్రత్యేక దర్శనం టికెట్లు ఇస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఈవో కట్ట సుధాకర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టికెట్లు బుక్ చేసుకోవాలనుకునే భక్తులు https: keesaragutta.telangana.gov.in/ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు అన్నారు

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**దౌల్తాబాద్, నవంబర్ 3 (ప్రజాస్వరం) :**

విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు పెంకుటిల్లు దగ్ధమైన కుటుంబాన్ని ఆదుకుంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో విద్యుత్ శాఖతో ఇల్లు దగ్ధమైన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమవడం చాలా బాధాకరమని, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణాపాయం తప్పిందన్నారు. ఈ ప్రమాదంలో మారుపాక అర్జున్ ఇంట్లో వస్తువులు, నిత్యవసర సరుకులు, బియ్యం, డబ్బులు, బంగారం పూర్తిగా కాలిపోయాయని దానితో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. తక్షణం సహాయంగా నిత్యవసర వస్తువుల కోసం ఆర్థికసాయం అందజేయడం జరిగిందని, ప్రభుత్వం అర్జున కుటుంబాన్ని ఆదుకోవాలని వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, స్వామి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
ఆదివారం 3 నవంబరు 2024
www.prajaaswaramdaily.com
2 pm

# కన్నడ సినీ ఇండస్ట్రీలో విషాదం



## ఫ్యాన్‌కు ఉరేసుకుని స్టార్ డైరెక్టర్ గురుప్రసాద్ ఆత్మహత్య

చెన్నై : కన్నడ భాషలో పలు సూపర్ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించి, కొన్ని సినిమాల్లో కూడా నటించిన గురుప్రసాద్ అనుమానాస్పదంగా కన్నుమూశారు. మదనాయకహళ్లిలోని అపార్ట్‌మెంట్‌లో సూసైడ్ చేసుకున్నాడు. అప్పులకు భయపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల దర్శకత్వం వహించిన 'రంగనాయక' చిత్రం ఘోర పరాజయం పాలైంది. దీంతో అతను పూర్తిగా అప్పుల పాలయ్యాడు. అంతే కాకుండా కొన్ని నెలల క్రితం రెండో పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. గత ఎనిమిది నెలలుగా బెంగళూరు ఉత్తర తాలూకాలోని మదనాయకనహళ్లి సమీపంలోని టాటా న్యూ హావెల్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. ఇప్పుడు అక్కడే గురుప్రసాద్ మృతదేహం కనిపించింది. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తోందని గమనించిన స్థానికులు తిరిగి చూడగా ఫ్యానికి వేలాడుతున్న గురుప్రసాద్ మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మదనాయకనహళ్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. గురు ప్రసాద్ మృతికి నివాళి అర్పిస్తున్నారు

### హామీలను విస్మరించిన

# రేవంత్ సర్కారు



## రుణమాఫీ, రేషన్‌కార్డుకు లింకు పెట్టడమేంటి?

పంటలు కొనే దిక్కులేదు

పత్తిరైతులకు మద్దతు ధర ఏదీ?

బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, ప్రజాస్వరం: రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని చేసిన వాగ్దానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిందని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ విమర్శించారు. 'రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయే' అని ఎద్దేవా చేశారు. పంటలు కొనే దిక్కు లేదు.. పత్తి రైతులకు మద్దతు ధర లేదన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణ మాఫీకి, దీనికి లింకు పెట్టడమేంటి?అని ఆయన ప్రశ్నించారు.

### అధికారంలోకి వచ్చాక మాయమాటలు

"అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెప్పారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట మాట్లాడుతూ అన్న దాతలను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు నిర్వ హించారో చెప్పే దమ్ముందా? గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు.. ఆ హామీలన్నీ ఏమయ్యాయి? అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ నాయకులు 25 విదేశీ పర్యటనలు చేశారు. రైతుబంధు, రుణమాఫీకి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి? పథకాలను అమలు చేయకుండా తెరపైకి రోజుకో డైవర్షన్ తెస్తూ హై'డ్రామా' చేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదు. తేమ పేరుతో అడ్డగోలుగా కొర్రీలు పెట్టి పత్తి కొనకుండా నిరాకరిస్తున్నారు. 420 హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారు" అని లక్ష్మణ్ విమర్శించారు.



### 6న యాదగిరిగుట్టకు

# సీఎం రేవంత్

## ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

యాదగిరిగుట్ట : ఈ నెల 6న యాదగిరి గుట్టకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు సమాచారం. సీఎం 6వ తేదీన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరి శీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని అధి కారులను ఆదేశించారు.

# రెండో రాజధానిగా వరంగల్

## అభివృద్ధి చేస్తామన్న : మంత్రి పొంగులేటి

### కేంద్రం అనుమతితో మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి తెస్తాం

వరంగల్, ప్రజాస్వరం: భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరంగల్‌లో భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



# కుమురంభీం జిల్లాలో రోడ్డు ప్రమాదం

## హెడ్ కానిస్టేబుల్ మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

ఆసిఫాబాద్, ప్రజాస్వరం : కుమ్రం భీం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ యాక్సిడెంట్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. సిర్పూర్ టీ మండలం వేంపల్లి సమీపంలో రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవాదుల గేట్ వాల్ లీక్



## ఉవ్వెత్తున ఎగసిపడిన నీరు

### పెద్దకోడెపాక శివారులో ..

హనుమకొండ: హనుమకొండ జిల్లా శాయంపేటలో దేవాదుల గేట్‌వాల్ లీకైంది. దీంతో నీరు ఉవ్వెత్తున ఎగసి పడింది. జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు నుంచి ధర్మసాగర్‌కు నీటిని తరలించేందుకు ఫేజ్-2లో భాగంగా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం శాయంపేట మండలం పెద్దకోడెపాక శివారులో గేట్‌వాల్ లీకైంది. దీంతో ఒక్కసారిగా నీరు అంత ఎత్తుకు ఎగసిపడింది. సమీపంలో ఉన్న పంట పొలాలు నిండిపోయాయి. కాగా, చలివాగు ప్రాజెక్టు వద్ద ఉన్న దేవాదుల సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సమస్య తలెత్తి మోటార్ల నుంచి ఎక్కువ ఒత్తిడితో నీటి ప్రవాహం జరగడం గేట్‌వాల్ లీకైనట్లు అధికారులు తెలిపారు. వెంటనే మోటార్లను నిలిపివేసి మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు.

# యూపీ సీఎం యోగిని చంపేస్తాం..

## ముంబై పోలీసులకు బెదిరింపు కాల్

### ఆగంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు

లక్నో : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ముంబై పోలీసులకు ఫోన్ చేశాడు. పది రోజుల్లోగా యోగి తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించాడు. లేదంటే బాబా సిద్ధిఖీ లాగా యోగి ఆదిత్యనాథ్ కూడా చనిపోతాడని బెదిరించాడు. ఈమేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు శనివారం సాయంత్రం ఓ వ్యక్తి ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు ఫోన్ కాల్ ఎవరు చేశారు.. ఎక్కడి నుంచి చేశారనే వివరాలు ఆరా తీస్తున్నారు. బెదిరింపులకు పాల్పడ్డ ఆగంతకుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ (అజిత్ వర్గం) నేత బాబా సిద్ధిఖీ గత నెలలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాంద్రాలో కుమారుడు, ఎమ్మెల్యే జీశాన్ సిద్ధిఖీ ఆఫీసు ముందు బాబా సిద్ధిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన సిద్ధిఖీ.. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయారు. ఈ హత్యకు పదిహేను రోజుల ముందు సిద్ధిఖీకి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. కాగా, సల్మాన్ ఖాన్ కు ఆత్మీయుడు కావడం వల్లే బాబా సిద్ధిఖీని హత్య చేశామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. సల్మాన్ ఖాన్ ను కూడా తుదముట్టిస్తామని బెదిరించింది. బాబా సిద్ధిఖీ కుమారుడు జీశాన్ సిద్ధిఖీకి కూడా బెదిరింపులు వచ్చాయి.

# 11న ఏపీ అసెంబ్లీ బడ్జెట్

## ఆరోజు నుంచే సమావేశాలు

### 5 నెలలకు బడ్జెట్ ప్రవేశపట్టేందుకు కసరత్తు

అమరావతి, ప్రజాస్వరం : ఈ నెల 11 నుండి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెలాఖరుతో ఓటాన్ బడ్జెట్ ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. 11వ తేదీనే పూర్తిస్థాయి బడ్జెట్ ను సభలో ప్రవేశపెట్టబోతున్నట్టు తెలుస్తోంది. అంతే కాకుండా పది రోజుల పాటు సమావేశాలు నిర్వహించి.. పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టే యోచనలో ఏపీ సర్కార్ ఉన్నట్టు సమాచారం. ఉదయం 10 గంటలకు కేబినెట్ భేటీతో పాటు అదే రోజు బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తుందట. మొత్తం 5 నెలలకు బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం అందుతోంది.




నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆర్థికశాఖపై రెండుమూడు విడతలుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. గత ఆరు నెలలుగా ఓటాన్ బడ్జెట్ తోనే ప్రభుత్వం నడుస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర చరిత్రలో మొదటి సారి ఒకే ఏడాది రెండుసార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు వెళుతున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### ఓటాన్ బడ్జెట్

ఆర్థిక పరిస్థితిపై స్పష్టత కోసమే గడువు తీసుకోవాల్సి వచ్చిందని వివరించాయి. దానికి అనుగుణంగానే రెండోసారి కూడా ఏపీ సర్కార్ ఓటాన్ బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇక చివరి అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రాలను సైతం విడుదల చేసింది. ఆర్థిక పరిస్థితి, మద్యం, శాంతి భద్రతలపై వివరాలను సభ ముందు ఉంచింది. గత సమావేశాల్లోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతారని భావించగా, ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తోనే కొనసాగించింది. గడువు ఈనెల చివరితో ముగియనున్న నేపథ్యంలో జరగబోయే సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం 3 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm


# యువకుడి దారుణ హత్య



## ఘటన స్థలంలో మెదక్ ఎస్పీ ఉదయ్

### ఆధారాల సేకరణలో క్లూస్ టీం

చిన్న శంకరంపేట, నవంబర్ 3 (ప్రజాస్వరం) : చిన్న శంకరంపేట మండల కేంద్రంలో వరుస హత్యలు పోలీసులకు సవాల్ గా మారాయి. తొమ్మిది రోజుల వ్యవధిలో రెండు ఒకే తరహా హత్యలు సంచలనం సృష్టిస్తున్నాయి మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక పద్మనాభ స్వామి వాలయం వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు గుర్తుతెలియని దుండగులు. ఉదయం మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే గత 24వ తేదీన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇదే తరహాలో గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో కొట్టి హత్య చేసిన అనంతరం పెట్రోల్ పోసి దహనం చేశారు.. ఆ కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయనప్పటికీ ఈరోజు అదే తరహాలో మరో హత్య జరగడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు హత్యకు గురవుతున్నట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల క్రితం జరిగిన హత్య కేసులో కూడా మృతుడు ఎవరు అనేది తెలియలేదు.. ఈరోజు హత్యకు గురైన మృతుడు కూడా ఎవరు అనేది తెలియలేదు. ఒకే తరహాలో హత్యలు జరగడంపై స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు, సంఘటన స్థలానికి మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, రామయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ లు తెలిపారు చేరుకొని విచారణ చేపట్టారు క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. హత్య చేసిన వ్యక్తి ఎక్కడెక్కడ తిరగడమే విషయాన్ని డాగ్ స్క్వాడ్ ఆధారంగా హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజుల క్రితం జరిగిన హత్యకు సంబంధించిన వ్యక్తి కూడా ఎవరు అనేది తెలియలేదని సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఆధారాలు సేకరిస్తున్నామని, గతంలో జరిగిన హత్య ఈ హత్య ఒకరే చేసినట్టుగా అనుమానం ఉన్నట్టు ఆయన తెలిపారు.



# మీపై ఏ కమిషన్ వేయాలి

**కాళేశ్వరంపై కమిషన్ వేశారు..**
**మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన కాంగ్రెస్**
**20 వేల టన్నుల మత్స్య సంపద దిగుబడి తగ్గడంపై చర్యలేవి?**
**జలాశయాల్లో చేపలను వదలడం లేదు**
**ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్, ప్రజాస్వరం: సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు అనుమతులు లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కోటి ఎకరాలకు నీరందిస్తున్న కాళేశ్వరంపై కమిషన్ వేశారు. ఇప్పుడు మీపై ఏ కమిషన్‌తో విచారణ చేయించాలని దుయ్యబట్టారు. మత్స్యకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టిందని.. రాష్ట్రంలో 20 వేల టన్నుల మత్స్య సంపద దిగుబడి తగ్గడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారితే పథకాల పేర్లు మారుతాయనీ.. కానీ కాంగ్రెస్ పాలనలో పథకాలే నామరూపాలు లేకుండాపోయాయని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మూసీ మురికిలో రూ.కోట్లు కుమ్మరించడంపై ఉన్న ప్రేమ.. జలాశయాల్లో జలపుష్పా(చేపలు)లను వదలడంలో లేదని విమర్శించారు. ఉపాధి లేక బోసిపోయిన బెస్తవాడలపై.. వారి దీన స్థితిపై ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేదని పోస్టులో పేర్కొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు రూ.5 వేల కోట్లు

**తెలంగాణలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యం**
**డిప్యూటీ సీఎం భట్టి**



సూర్యాపేట, ప్రజాస్వరం : తెలంగాణలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేటలోని గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.5 వేల కోట్ల ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేటాయించామన్నారు. ఇటీవల విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచామన్నారు. ఇదే సభలో మంత్రులు ఉత్తమ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండేళ్ల బాలుడిపై కుక్కల దాడి

హైదరాబాద్, ప్రజాస్వరం : హైదరాబాద్‌లోని అల్లాపూర్‌లో వీధి కుక్కల దాడిలో రెండున్నరేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. కుక్కలు బాలుడిని లాక్కెళ్లి దాడి చేయడం సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. కుక్కల దాడితో చిన్నారి విలవిలలాడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన బాబుని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలనీవాసులు వీధి కుక్కల బెడదనుండి రక్షించాలని కోరుతున్నారు. పిల్లల్ని ఒంటరిగా వదలాలంటే భయం వేస్తోంది.. వీధిలోనే.. ఇంటి ముందే ఆడుకుంటున్నా క్షణక్షణం కనిపెట్టుకుని ఉండకపోతే ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయం.. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల స్వైర విహారం అంతలా కనిపిస్తోంది.

# మీదే ప్రపంచ రికార్డు

**కేంద్రమంత్రి బండి సంజయ్‌పై మంత్రి పొన్నం**
**మీరు తెచ్చిన 150 లక్షల కోట్ల అప్పు.. దేశానికి గుదిబండ అంటూ విమర్శ**



హైదరాబాద్, ప్రజాస్వరం : అప్పులు తేవడంలో మీది ప్రపంచ రికార్డు అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు.తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలుకావడం లేదని బండి సంజయ్ విమర్శించారు. దీనిపై నేడు స్పందించిన పొన్నం మాట్లాడుతూ.. ఢిల్లీ చెప్పులు మోసే గుజరాత్ గులాములు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు ఎగ్గొట్టడంలో, అప్పులు తేవడంలో బీజేపీ ప్రపంచ రికార్డు సాధించిందని మండిపడ్డారు. రైతులకు ప్రతి నెలా పింఛన్, పేదలకు ఉచిత విద్యుత్, సామాన్యుల అకౌంట్లలో రూ. 15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు, విభజన హామీలు.. ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఎగ్గొట్టిన హామీలు చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారని అన్నారు.

అప్పుల విషయానికొస్తే.. మీరు తెచ్చిన 150 లక్షల కోట్ల అప్పులు దేశానికి గుదిబండగా మారాయని విమర్శించారు. ఏటా మీ అప్పులకు వడ్డీలు కట్టేందుకే 11 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు తప్ప దేశానికి చేసింది శూన్యమని అన్నారు. కానీ కోతలు, వాతలతో సామాన్యుల నడ్డి విరచడంలో నిష్ణాతులని విమర్శించారు.

**తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు**

ఆడబిడ్డల ప్రసూతి ప్రయోజనాల్లో కోత, విద్యార్థుల స్కాలర్ షిప్స్‌లో కోత, వయోవృద్ధుల రైలు ప్రయాణ రాయితీలకు కోత, రేషన్ కార్డుల్లో కోత, ఎరువుల సబ్సిడీలో కోత, గ్యాస్ సబ్సిడీలో కోత, ఉపాధి హామీ నిధుల్లో కోత, ఫసల్ బీమాలో కోత, సెస్ ల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు, పెట్రోల్ డీజిల్ ధరల వాతలు మీ పాలన వైఫల్యానికి నిదర్శనాలని పేర్కొన్నారు. అటువంటి మీరు 10 నెలల ప్రజా ప్రభుత్వంపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగానే ఉందని అన్నారు. చేతనైతే తెలంగాణ హక్కులను కాపాడాలని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించాలని సవాల్ చేశారు. అంతేకానీ అవాకులు చవాకులు పేలితే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు గాక క్షమించదని హెచ్చరించారు.

# కేసీఆర్‌కు ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది



**కేటీఆర్ పాదయాత్ర.. కుటుంబ కలహాల పాదయాత్ర**

**చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలికేందుకు ప్రజలు రెడీ**
**ఎంపీ ధర్మపురి అరవింద్**

హైదరాబాద్, ప్రజాస్వరం : వారిద్దరిది ఒకే పార్టీ. ఒకే కుటుంబానికి చెందిన నేతలు కూడా వారు. అయితే వారిద్దరి మధ్యనే రాజకీయ పోటీ వాడి వేడిగా సాగుతోందని బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ కామెంట్ చేశారు. ఆ ఇద్దరు నేతలు ఎవరో కాదు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలైన కేటీఆర్, హరీష్ రావు.

ఇటీవల కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడంపై తాజాగా ఎంపీ అరవింద్ స్పందించారు. నిజామాబాద్ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో అరవింద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో గాల్లో లెక్కలేస్తూ పరిపాలన సాగించిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి, కుటుంబ పాలన సాగించిన పార్టీగా బీఆర్ఎస్ కు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని, కేటీఆర్ పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలికేందుకు ప్రజలు రెడీగా ఉన్నారన్నారు. రాజకీయాలలో అహంకార భావం పనికి రాదని, కేటీఆర్ కు అహంకారం ఏ మేరకు ఉండాలో అంతకుమించి ఉందంటూ ఘాటుగా విమర్శించారు.

**పాదయాత్రనా? పదవుల యాత్రనా?**


కేటీఆర్ పాదయాత్ర చేపట్టే ముందు తనది పాదయాత్రనా లేక పదవుల యాత్రనా అంటూ స్పష్టం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎక్స్పైరీ డేట్ వచ్చేసిందని, అందుకే హరీష్ రావు పాదయాత్ర ప్లాన్ చేసుకునే పనిలో ఉండగానే, కేటీఆర్ అందుకు పోటీగా పాదయాత్రకు సిద్ధమవుతున్నారన్నారు. కేటీఆర్ నిర్వహించే పాదయాత్ర కుటుంబ కలహాల పాదయాత్రగా అభివర్ణించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అఘాయిత్యాలు ప్రజలు ఇంకా మరువలేదని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో తామిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, హామీలను అమలు చేసే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచి రూ.500 బోనస్ వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు అరవింద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న 'క' టీమ్

హైదరాబాద్, ప్రజాస్వరం: కిరణ్ అబ్బవరం హీరోగా చిన్న సినిమాగా వచ్చిన 'క' ఇప్పుడు పెద్ద సక్సెస్ అందుకుంది. ఆ చిత్ర బృందం ఇప్పుడు విజయోత్సాహంతో ఉంది. తాజాగా 'క' టీమ్ నేడు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాని వచ్చింది. స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకుంది. 'క' చిత్రం పీరియాడిక్ థ్రిల్లర్ జానర్లో తెరకెక్కింది. ఈ చిత్రానికి సుజీత్-సందీప్ దర్శకత్వం వహించారు. దీపావళి సందర్భంగా అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తొలి రోజు రూ.6 కోట్ల మేర వసూళ్లతో ఔరా అనిపించింది. వీకెండ్ లోనూ ఆశాజనకరీతిలో వసూళ్లు రాబడుతోంది. ఈ సినిమా సోమవారం నాటికి బ్రేక్ ఈవెన్ కు వస్తుందని, అక్కడ్నించి వసూలయ్యే ప్రతి రూపాయి లాభమేనని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. దీపావళి వేళ దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్', శివకార్తికేయన్ 'అమరన్' చిత్రాలు కూడా వచ్చినప్పటికీ, వాటి నుంచి పోటీ తట్టుకుని 'క' విజయవంతం కావడం విశేషం.

# అంబులెన్స్‌లో ఉత్సవానికి కేంద్రమంత్రి

**రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు కేసు**



తిరువనంతపురం: కేంద్రమంత్రి సురేశ్ గోపిపై కేసు నమోదైంది. ఆయన అంబులెన్స్‌లో త్రిశ్సూర్ ఉత్సవానికి రావడమే అందుకు కారణం. రాజకీయపక్షాల ఫిర్యాదు మేరకు తాజాగా కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. త్రిశ్సూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్సూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి.. ఈ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సురేశ్ గోపికి సహాయం చేసేందుకే ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపించాయి. నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది. తాజాగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# 25 నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు

**సభ ముందుకు జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులు**



ఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలకు వేళైంది. ఈనెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు నిర్వహించవచ్చని సంబంధిత వర్గాలు శనివారం పేర్కొన్నాయి. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పావులు కదుపుతున్నట్లు తెలిపారు. జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులు పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చకు వస్తాయని తెలుస్తోంది. ఇక ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించడం గమనార్హం.

నవంబర్ 26వ తేదీన పార్లమెంటు ఉభయ సభల సమావేశం ఉండనున్నట్లు తెలుస్తోంది. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపజేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇటీవల హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా గురుగావ్ సభలో అమిత్ షా ఈ విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఇండియా కూటమి సహా దేశంలోని చాలా పార్టీలు.. ఈ జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

**వాడీవేడి చర్చ?**

దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కావని కాంగ్రెస్ పార్టీ పదే పదే చెబుతోంది. ఇక వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపైనా ముస్లిం సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ రెండు బిల్లులు గనక పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అధికార ఎన్డీఏ కూటమి.. విపక్ష ఇండియా కూటమి సభ్యుల మధ్య వాడీ వేడి చర్చ సాగతుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.